

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట




మంగళవారం, జూన్ 2, 2026 పేజీలు :6


## 4న మఖ్తల్‌కు ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి రాక

-సాగునీటి ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం: మంత్రి వాకిటి శ్రీహరి

-సాగునీటి ప్రాజెక్టులపై 4న చాపర్లో సిఎం, మంత్రులు ఏరియల్ సర్వే



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి):**
సాగునీటి ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ అంకురార్పణ, ప్రస్తుత రేవంత్ రెడ్డి నిర్మాణాలను రూపుదిద్దడంతో వలస లేబర్ జిల్లాను కోనసీమగా మారుస్తున్నాడని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో కృష్ణా,భీమానది మీద రెండు బ్యారేజీల నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయడానికి ఈ నెల 4న మక్తల్ కు విచ్చేయున్న సందర్భంగా సోమవారం

## పేటలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక



రాష్ట్ర అవతరణ వేడుకలకు మహబూబ్‌నగర్‌లో

## ఘన ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జూన్ 2న కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం పరిశీలించారు. వేడుకలను అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టిన



## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

-ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

-గోడపత్రిక ఆవిష్కరణలో ఎంపీ మల్లు రవి

నాగర్ కర్నూల్ : జూన్ 02(ప్రజా జ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుండి జూన్ 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన గోడపత్రికను నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అచ్చంపేట



### 4న మఖ్తల్‌కు ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి రాక





రాత్రి 8 గంటల ప్రాంతంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక,ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మక్తల్ గురుకుల పాఠశాల సమీపంలో సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ప్రియాంక తో పాటు జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్,డిఎస్పి,మున్సిపల్ చైర్ పర్సన్, ఇరిగేషన్ అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు తాగునీరు అందించేందుకు జూరాల బ్యాక్ వాటర్ నుంచి సాధ్యమవుతుండగా కెసిఆర్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్ నార్లాపూర్ నుండి ఎగువన మహబూబ్ నగర్,నారాయణపేట్,మఖ్తల్ నియోజకవర్గాలు వందలాది అడుగుల ఎత్తున అందించే తరుణంలో ఏ చిన్న టెక్నికల్ లోపం పైపుల లీకేజీ వల్ల రోజుల కొద్దీ తాగు నీళ్లకు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈనెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి బేగంపేట నుండి చాపర్లో బయలుదేరి కోయిల్ సాగర్ ఏరియల్ సర్వే చేసుకొని నర్వ మండలం జంగం రెడ్డిపల్లి దగ్గర ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఏరియల్ సర్వే. మాగనూరు మండలం కృష్ణా నది పరివాహ ప్రాంతంలో కొల్పూరు. కర్ణాటక కొర్తికొండ, కృష్ణ మండలం భీమా నది సంగమం సూగుర్ లింగంపల్లి,రోడ్ కం బ్యారేజీలను ఏరియల్ సర్వే చేసుకొని మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ఏర్పాటుచేసిన హెలిపాడ్ దగ్గరికి చేరుకొని ఫోటో ఎగ్జిబిషన్ చూసుకొని నారాయణ పేట్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్టులకు సంబంధించి అధికారులతో రివ్యూ మీటింగ్ చేసుకొని అనంతరం విఐపి చాపర్లో జూరాల బయలుదేరుతారు. ఆయన వివరించారు. ఈ రెండేళ్లలో ఈ పనులను పూర్తయితే మఖ్తల్ నియోజకవర్గంలో దాదాపు 8 టీఎంసీల నీటితో దాదాపు లక్షలాది ఎకరాల సాగుబడిలోకి వస్తాయని. తాగునీటి సమస్య కూడా తీరుతుందన్నారు. దాంతోపాటు కృష్ణ నదిపై కట్టిన ప్రాజెక్టుల వల్ల బ్యాక్ వాటర్ లో నీట మునిగిపోయిన అంకెన్ పల్లి,అనుగొండ,దాదనపల్లి, పారేవుల,గడ్డంపల్లి,భూత్పూర్,నేరేడుగం, ఉజ్జల్లి ముంపు గురైన గ్రామాల ఆదుకునేందుకు వారికి పునరావసం చేసేందుకు నష్టపరిహారం అందించాలని ఈ ప్రాంత ఎమ్మెల్యే మంత్రిగా ఇప్పటికే సీఎం ప్రత్యేక దృష్టికి తీసుకెళ్లానని బాధిత నిర్వాసితులకు న్యాయం చేయాలని వారికి నష్టపరిహారం ఇస్తూ ఎగువ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృతనిక్షయంతో ఉందని ఆయన అన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వాగులపై వంతల నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆ గ్రామల ప్రజలు జాతీయ పతాకాన్ని చేతబట్టి చాపర్లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు స్వాగతం పలకాలని,మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు. ప్రాజెక్టు అధికారులు రెవెన్యూ సిబ్బంది. పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,అటవీ శాఖ జిల్లా అధికారి రేవంత్ చంద్ర,అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం నేటి సమాజం ముందున్న అత్యంత ముఖ్య బాధ్యత అని ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,అటవీ నిర్మూలన, కాలుష్యం వంటి సమస్యలు మానవ మనుగడకే సవాలుగా మారాయని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ రక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే ప్రకృతి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,నీటి వనరులను పరిరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అన్నారు. ఉన్న అడవులను కాపాడడం మన అందరి కర్తవ్యంగా భావించాలని,అందుకే ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఈ అంశాన్ని చేర్చిందన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు,యువతలో అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యసాధనకుఅనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణ పరిరక్షణ విజయవంతమవుతుందని,మొక్కల పెంపకం, చెరువుల సంరక్షణ,వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని ప్రకృతిని ప్రేమించడం అంటే భవిష్యత్తును కాపాడుకోవడమేనన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర మాట్లాడుతూ జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రత్యేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామని పాఠశాల,కళాశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు,పంచాయతీలు,స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పర్యావరణ అవగాహన సదస్సులు,మొక్కల నాటడం,ర్యాలీలు,గోడపత్రిక ప్రదర్శన,పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,అటవీ శాఖ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఘూా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి గారు కోరారు.

### రాష్ట్ర అవతరణ వేడుకలకు మహబూబ్‌నగర్‌లో

# ఘన ఏర్పాట్లు

పలు సూచనలు చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ ప్రదేశంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ఏర్పాటు చేస్తున్న కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు చేసిన టెంట్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రదర్శన స్టాళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, జిల్లా పరిపాలన అధికారి సువర్ణరాజు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేటలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి

నారాయణ పేట జిల్లా కేంద్రంలో నిర్మాణాలు పూర్తయిన మూడు ఇందిరమ్మ ఇండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ప్రారంభించారు. పేట మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డులో ఉజ్జెల్లీ నర్సమ్మ, 4 వ వార్డులో వరలక్ష్మి, 9వ వార్డులో దాసరి కమల శ్రీ లకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులు కలెక్టర్ తో పాటు అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి ప్రవేశం చేసిన వేళ లబ్ధిదారులకు కలిగిన అనుభూతి, వారి పిల్లలు, చదువు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, పుర వైస్ చైర్ పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్లు మహేశ్, గొల్ల రవితేజ యాదవ్, రాజేష్ ఘట్, హౌసింగ్ ఏ ఈ గౌస్, వార్డు ఆఫీసర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు తదితర అంశాలకు సంబంధించిన పలువురు బాధితుల వినతులను ఓర్పుతో విని సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు. మహిళలు, వృద్ధులు మరియు సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.



# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారీ అవగాహన ర్యాలీ






**గద్వాల జూన్ 01(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం-2026 సందర్భంగా జిల్లా వైద్య డ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా పాత డీఎంహెచ్ఓ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య డ ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జె.సంధ్యా కిరణ్మయి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.రాజు,డాక్టర్ ప్రసూనారాణి,సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్,ఎన్జీవో ప్రతినిధి అతికుర్ రెహమాన్, జిల్లా వైద్య సిబ్బంది,మెడికల్ ఆఫీసర్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,ఎంఎల్హెచ్పీ సిబ్బంది పాల్గొన్నారు.ర్యాలీలో ఆశా కార్యకర్తలు "పొగాకు మానండి-ప్రాణాలు కాపాడుకోండి","సిగరెట్ కాలిస్తే ఆయుష్షు కాలుతుంది","గుట్కా గుండెకు చేటు","సే నో టు టొబాకో" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాత బస్టాండ్ వరకు కొనసాగింది.అనంతరం పాత బస్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది పొగాకు వినియోగం కారణంగా మరణిస్తున్నారని తెలిపారు.పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్,గుండెపోటు,పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు.యువత పొగాకు వ్యసనానికి దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని,జిల్లాను 'టొబాకో ఫ్రీ డిస్ట్రిక్ట్'గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిబ్బందితో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ అజ్గర్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు,డిప్యూటీ డీఎంహెచ్ఓ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు,గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్ ఆశా కార్యకర్తలు,మెడికల్ ఆఫీసర్లు,అర్బన్ హెల్త్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీలో పాల్గొన్న వారికి పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కరపత్రాలు పంపిణీ చేశారు.

# ప్రజా పాలన-ప్రగతి నివేదిక బస్సు యాత్రకు సర్వం సిద్ధం






**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 01:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న "ప్రజా పాలన-ప్రగతి నివేదిక బస్సు యాత్ర"కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి,ఏఐసీసీ కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ యాత్ర జూన్ 2న ప్రారంభం కానుంది.అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం వద్ద జోగులాంబ అమ్మవారి దర్శనం,ప్రత్యేక పూజలు,వాహన పూజ అనంతరం మధ్యాహ్నం 1 గంటకు బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా నాయకులు తెలిపారు.నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మొదటి మూడు రోజులు జూన్ 2,3,4 తేదీల్లో అలంపూర్ నియోజకవర్గంలో బస్సు యాత్ర కొనసాగనుండగా, అనంతరం మూడు రోజులు గద్వాల్ నియోజకవర్గంలో పర్యటించనుంది. యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఎంపీ మల్లు రవి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ సంయుక్తంగా రూపొందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు,నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై బస్సు యాత్రను విజయవంతం చేయాలని డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జేఏసీ ఎజెండా

- ప్రతిపక్ష పాత్రతో అవినీతిపరుల భరతం పడుతున్నాం
- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా మహేందర్ నాయుడు నియామకం

**వనపర్తి, జూన్ 1 (ప్రజాజ్యోతి):**
ప్రజా సమస్యల పరిష్కారమే బీసీ పొలిటికల్ జేఏసీ ప్రధాన ఎజెండా అని రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన బి. మహేందర్ నాయుడును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమించారు. ఈ సందర్భంగా యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ, మహేందర్ నాయుడు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఆయన సేవలు మండలానికే పరిమితం కాకుండా జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. గత పదేళ్లుగా బీసీ పొలిటికల్ జేఏసీ నిర్వహించిన ఉద్యమాల్లో మహేందర్ నాయుడు కీలక పాత్ర పోషించారని, ఆయన నాయకత్వంలో జిల్లా కమిటీలు మరింత చురుకుగా పనిచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు అవినీతికి పాల్పడుతున్న అధికారులపై పోరాటం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. జేఏసీకి సహకరిస్తున్న ప్రజలు, నాయకులు, మీడియా ప్రతినిధులు మహేందర్ నాయుడుకు కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీవీ గౌడ్, నాయకులు బాలవర్ధన్, రాములు, కురుమూర్తి, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు వాడకాన్ని మానుకోవాలి - డాక్టర్ రాధిక



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 01:**
ఇటిక్యాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజు డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.పొగాకు, గుట్కా,సిగరెట్లు,మద్యం సేవించడం వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు తదితర అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్ రాధిక తెలిపారు.పొగాకు వాడకం వల్ల ఆయుష్షు తగ్గి ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొంటూ,ఇప్పటికైనా పూర్తిగా మానుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది,స్థానిక ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## ఆర్.కిషోర్ జన్మదిన వేడుకలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 01:**
అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.కిషోర్ జన్మదిన సందర్భంగా అలంపూర్ చౌరస్తాలోని కిషోర్ కార్యాలయంలో అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ..కిషోర్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులలో ఉండి ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా అభిమానులు కోరుతూన్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కిషోర్ యువ సైన్య సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్.రమేష్ కు ఘనంగా వీడ్కోలు

**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 01:**
వెటర్నరీ డాక్టర్.యూ ఆర్. రమేష్ కి ఘనంగా వీడ్కోలు పలికారు సాదారణ బదిలీల్లో బాగంగా మహబూబ్ నగర్ కు ట్రాన్స్ఫర్ ఐన వెటర్నరీ డాక్టరు యు ఆర్.రమేష్ కు వివిధ ప్రజా సంఘాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ,డాక్టర్ రమేశ్ సేవలు వెటర్నరీ రంగములో చీరస్త్రాయిగా నిలిచిపోతారని అంతే కాకుండా డాక్టర్ రమేశ్ వృత్తి పరంగానే కాకుండా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించిన వ్యక్తిగా కొనియాడారు ఈ సందర్భంగా పలువురు డాక్టర్ రమేష్ ను శాలువా పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పెద్ద ఇస్మాయిల్,ప్రజా ఫ్రంట్ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్,టీచర్ షబ్బీర్, రైతాంగ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, వెటర్నరీ డాక్టర్లు మీ వరలక్ష్మి,బి.అర్పిత, సూపర్డెంట్ సూపర్డెంట్ ఆయుబ్భ్,జేబీవోలు ఉమాదేవి,రంగు మాధవి లత,జూనియర్ అసిస్టెంట్లు రళ్ల భీమయ్య,రామచంద్రారెడ్డి,సందీప్,వెటర్నరీ వెటర్నరీ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు నారాయణపేట జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ముఖ్య ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం, పోలీసు జాగిలాల సహాయంతో సమగ్ర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమ్మర్ధం అధికంగా ఉండే ప్రాంతాలు మరియు ఇతర ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పేలుడు పదార్థాలు లేదా ఇతర అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనే కోణంలో ప్రతి ప్రాంతాన్ని ప్రత్యేక పరికరాలతో తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కూా మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే సమీప పోలీసు అధికారులకు లేదా డయల్–100కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే ప్రజలు వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అందరూ సంతోషంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో జీవితాలలో మార్పు

## –ఒకే రోజు తొమ్మిది గృహప్రవేశాలు –సర్పంచ్ మేకల మణెమ్మ

**నాగర్ కర్నూల్ : జూన్ 01(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల జీవితాలు మారుతున్నాయని సర్పంచ్ మేకల మణెమ్మ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పూర్తి అయిన 9ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహనిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా నిరుపేద కుటుంబాల మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందని అన్నారు.మొదటి విడతలో నలభై ఇళ్ళు మంజూరు కాగా 80 శాతం ఇళ్ళు పూర్తి అయ్యాయని మిగిలిన ఇళ్ళ నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో పైలెట్ ప్రాజెక్టు గా ఉన్న పెద్దాపూర్ గ్రామంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ళ రాజేష్ రెడ్డి సిద్ధాంగా ఉన్నారని అన్నారు.ఒక ప్రణాళికాబద్ధంగా మొదటి విడతలో ఎదురైన మంచి చేడులను పరిగణలోకి తీసుకొని రెండవ విడతలో మరింత పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు.

సకాలంలో బిల్లుల చెల్లింపులు



–పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి

అనంతరం పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో లక్ష రూపాయలు,రెండవ దశలో మరో లక్ష,మూడవ దశ పూర్తి ఐనతరువాత రెండు లక్షలు ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత ఒక లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులఇళ్లను త్వరతగతిన పూర్తి చేయించడమే ముఖ్య లక్షంగా బిల్లుల చెల్లింపులలో జాప్యం లేకుండా బిల్లులు చెల్లెస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదిరే బాల్ రాజ్,కే.శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ బాబు రెడ్డి,

## పోలీసుల సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్స్ పరిశీలించిన అదనపు ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజ్ హుల్ హక్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్స్‌ను అదనపు ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజుల్ హక్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సెర్మోనియల్ గార్డ్ సిబ్బంది నిర్వహించిన కవాతును, గౌరవ వందనం ప్రక్రియను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఈ వేడుకలను అత్యంత గౌరవప్రదంగా, క్రమశిక్షణతో నిర్వహించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందన్నారు.గార్డ్ ఆఫ్ ఆనర్‌లో పాల్గొనే సిబ్బంది సమయపాలన, ఏకరూపత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఎంటీవో, ఆర్ఐ, విజయ్ భాస్కర్, ఆర్ఎస్ఐ శివశంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి అవాస్ యోజన మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపడుతున్న ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో నిర్మించిన ఇంటిని వార్డు కౌన్సిలర్ కర్రె కల్పన రఘురామయ్య గౌడ్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పదకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని పేదవారికి దరఖాస్తు చేసుకోవడానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ాజు గౌస్ గారు, ాదీజ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్య గౌడ్, లబ్దిదారు యూనిస్ మూస కుటుంబ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజావాణికి 23 ఫిర్యాదులు



**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 23 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి . ఆర్.ఓ.రాజేశ్వరి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జూన్ 30 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయి : జిల్లా ఎస్పీ జానకి
- అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్––1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. పోలీసుల అనుమతి లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## మైనర్ బాలిక ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మహిళలు, బాలికలకు రక్షణ కల్పించాలి**

**కె. కాశీనాథ్‌సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు**



**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న మైనర్ బాలిక అశ్విని ఆత్మహత్య ఘటన అత్యంత విషాదకరమైనది, బాధాకరమైనది మరియు ఆందోళన కలిగించేదిగా ఉందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె. కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ఆయన డిమాండ్ చేశారు.బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానికులు చేస్తున్న ఆరోపణల ప్రకారం ప్రేమ పేరుతో మోసపోయిన కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిష్పాక్షికంగా, పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించి, ఎవరి ప్రమేయమైనా ఉన్నట్లు తేలితే వారిపై సంబంధిత చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
మైనర్ బాలికల భద్రత, గౌరవం, విద్య మరియు భవిష్యత్తును కాపాడటం సమాజం, ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన అన్నారు. బాలికలను మోసం చేయడం, వేధించడం, బెదిరించడం లేదా మానసిక ఒత్తిడికి గురిచేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వేగవంతమైన దర్యాప్తు చేపట్టి, అవసరమైన న్యాయ మరియు మానసిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు, గ్రామాలు మరియు పట్టణాల్లో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువతలో, విద్యార్థుల్లో చట్టాలపై, మహిళల గౌరవం మరియు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

## బాలిక మరణానికి కారణమైన బాలున్ని కఠినంగా శిక్షించాలి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**
మైనర్ బాలికను ప్రేమించి ఆమె మరణానికి కారణమైన మైనర్ బాలుని కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. నారాయణపేట పట్టణ కేంద్రంలో అభం శుభం తెలియాని బాలికను ప్రేమించి ఆమె మరణానికి కారణమైన బాలుడిని కులం, మతం అతీతంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు .ఇలాంటి దుశ్చర్యను ఎ కులం ఎ మతం ప్రోత్సాహించదన్నారు. నిందితుడు చేసిన నేరాన్ని ఆ కులం కు లేదా మతం కు అంటకట్టడం దారణమన్నారు.ప్రేమ పేరుతో మోసపోతున్నవారు గాని మోసం చేస్తున్నవారు గాని పలానా కులం వారు, పలానా మతం వారు అని సామూహికంగా ఆ గుంపు మీద నింద వేయలేం అని అన్నారు ప్రజలు మత కలహాలకు దూరంగా ఉండాలని, శాంతిని కాపాడాలన్నారు.చెడును ఖండించాలన్నారు.అయితే సమాజంలో ఈ రకమైన తప్పుడు పోకడాలూ, ఆసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వారిని మాత్రం



చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో రిషి విద్యార్థుల ప్రతిభ

**ఆల్ ఇండియా ర్యాంకులతో మహబూబ్‌నగర్‌కు కీర్తి**

**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల, మెడికల్ ఇ ఐఐటీ అకాడమీ, మహబూబ్‌నగర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విశేష విజయాలు సాధించారు. ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచారు. కళాశాల విద్యార్థులలో అమెత్ నరేష్ ఆల్ ఇండియా ర్యాంక్ 500 సాధించగా, ఎం. నరహరి 1844, సి. ప్రవీణ్ కుమార్ 2204, సుమిత్ కుమార్ 2656, యశ్వంత్ 5734, నక్క అమృత 5856, తరుణ్ నాయక్ 6080, వి. కిరణ్ 6165, కిషోర్ కుమార్ 7403, జ్యోతిర్నాథ్ 11546, సయ్యద్ మిస్బావుద్దీన్ 12812 ర్యాంకులు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని కళాశాల డైరెక్టర్ వెంకటయ్య, చైర్మన్ చంద్రకళ వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత్వమే ఈ విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.పాలమూరు ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ, మెడికల్ మరియు ఐఐటీ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించడం ద్వారా రిషి జూనియర్ కళాశాల ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన ఫలితాల కోసం కళాశాల కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, అకాడమిక్ డీన్ కళ్యాణ్ బాబు, ప్రిన్సిపల్స్ రాఘవేంద్రరావు, వెంకటరత్నం, ప్రసన్నతో పాటు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## వడ్డేపల్లి మున్సిపల్ కొత్త కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ రెడ్డి



**జూన్ 1 వడ్డేపల్లి(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అశోక్ రెడ్డి ఓడీ ప్రాతిపదికన వడ్డేపల్లి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బాధ్యతల అప్పగింత కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది సమక్షంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ,వడ్డేపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు తీసుకుంటూ,పారిశుధ్యం,తాగునీటి సరఫరా,వీధి వెలుగులు,పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ప్రజల సహకారంతో వడ్డేపల్లిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్రకు ఘన సన్మానం



**కే టి దొడ్డి జూన్ 01(ప్రజా జ్యోతి):**
టీపీసీసీ ఎస్సీ సెల్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్రకు కేటీదొడ్డి మండల ఎంఆర్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,జిల్లాలోని ఎస్సీ వర్గాల ప్రజలకు అండగా నిలిచి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని కోరారు.అలాగే దళితులపై దాడులు,వివక్ష ఘటనలు జరగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేంద్ర మాట్లాడుతూ,ఎస్సీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు,పార్టీ,ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.శంకరన్న, ఎంఆర్పీఎస్ కేటీదొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,సీనియర్ నాయకులు టి.మాశప్ప,దిందప్ప,తయప్ప,నర్సింలు దేవదాసు,నర్సింలు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండ గుండ లో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**గ్రామ సర్పంచ్ రామచందర్**



**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**
నారాయణపేట మండలం బండ గుండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను ఈరోజు గ్రామ సర్పంచ్ రామ్ చందర్ రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశం చేశారు, తిన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగా గ్రామంలో కూడా ఇందిరమ్మ నూతన ఇళ్లకు ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు గ్రామానికి చెందిన,జబ్బని ఆనంద్ మరియు తిరుమల సాయమ్మ వీరిద్దరికీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను వారు పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ఈరోజు గ్రామ సర్పంచ్ రామచంద్రయ్య ఇ వారిని అభినందించడం జరిగింది

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్

**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**
జలాల్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు బోయ అనంతమ్మ రాములు ఇల్లును ప్రారంభించిన మన జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సదాశివ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహాలింగప్ప ఉపసర్పంచ్ ఆర్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు తమప్ప, రేఖ అంజి,జ్యోతి లింగం నాగమ్మ తిమ్మప్ప, సడక్ శివప్ప, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగిరెడ్డి సార్, మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు వాకిటి శివలింగప్ప, పార్టీ యువజన ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి, అనిల్ కుమార్, తిమ్మప్ప గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్లాస్టిక్‌కు నో చెప్పండి... ప్రకృతికి ఎస్ చెప్పండి

**- సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత**

**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనపై అటవీ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, జీవవైవిధ్యానికి, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. "ప్లాస్టిక్‌కు నో చెప్పండి... ప్రకృతికి ఎస్ చెప్పండి" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లు, కత్తులు, చంచాలు, స్ట్రాలు వంటి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలనకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వీటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులైన జూట్ సంచులు, స్టీల్ బాటిళ్లు, విస్తరాకులు లేదా అడవి ఆకులతో తయారుచేసిన ప్లేట్లను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ అటవీ రేంజ్ అధికారి అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.



## జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**- మందుల నిల్వలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

**జడ్చర్ల/మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** అదనపు కలెక్టర్ (ఎల్.బి.) మధుసూదన్ నాయక్ సోమవారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఔట్ పేషెంట్ (ఓపీ) రిజిస్ట్రేషన్, సిబ్బంది హాజరు వివరాలను సమీక్షించారు. రోగుల రికార్డులను పరిశీలించి, ఆరోగ్య సేవల అందజేతపై ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు.ప్రస్తుతం సీజనల్‌గా పాముకాటు సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, పాముకాటు చికిత్సకు అవసరమైన యాంటీ స్నేక్ వెనం (ఏ ఎస్ వి)తో పాటు ఇతర అత్యవసర మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగినంత మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అదనంగా, ఆసుపత్రి వార్డులు, మరుగుదొడ్లు, వేచి ఉండే ప్రదేశాలు, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అమలు చేస్తున్న పారిశుధ్య చర్యలను పరిశీలించారు. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని పేర్కొంటూ, రోగులకు మెరుగైన వైద్య



సేవలు అందించేందుకు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని, నిరంతర వైద్య సేవలు, సరైన మందుల లభ్యత, ఉన్నత ప్రమాణాల పారిశుధ్యాన్ని తప్పనిసరిగా కొనసాగించాలని ఆసుపత్రి అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల సొంతింటి కల సాకారం

**-ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి**

**-ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ : జూన్ 10 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్లతో పేదకుటుంబాల సొంతింటి కల సాకారమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం,తెల్కపల్లి,నాగర్ కర్నూల్, బిజినపల్లి,తాడూరు మండలా కేంద్రాలతో పాటు ఆయా మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహాల్లో ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించి, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవ ప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి భద్రత,ఆత్మగౌరవం మరియు భవిష్యత్తుకు భరోసా కల్పించే శాశ్వత ఆస్తి అని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,జూఖంఛి చైర్మన్లు,గ్రామాధ్యక్షులు,ప్రతినిధులు,నాయకులు,అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



## తహసీల్దార్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**నారాయణపేట ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి**

జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూ భారతి, సాదా బైనామా, ఎస్ ఐ ఆర్ ప్రగతి పై మండలాల వారీగా చర్చించారు. వీటితో పాటు ప్రజావాణి ఫిర్యాదులను వారం లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. నారాయణ పేట, మక్తల్ నియోజక వర్గాలలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాలు ఇచ్చారా లేదా అని ఎన్నికల విభాగం అధికారులను ప్రశ్నించారు. మక్తల్ నియోజక వర్గంలో ఆయా పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు ఇచ్చారని, నారాయణ పేట నియోజక వర్గంలో ఇంకా అన్ని పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాలు ఇవ్వలేదని సెక్షన్ అధికారిని జయసుధ కలెక్టర్ కు తెలిపారు. వెంటనే రెండు నియోజక వర్గాలలో అన్ని పార్టీల బీ ఎల్ ఏ ల జాబితాలు తప్పనిసరిగా తెప్పించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఈహెచ్ఎస్ సమస్యలు పరిష్కరించాలి

**- ఉద్యోగ, ఉపాధ్యాయులపై అదనపు భారం మోపొద్దంటూ టీపీయూఎస్ డిమాండ్**



**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఈహెచ్ఎస్ పథకం పేరుతో అదనపు భారం మోపడం సరికాదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం టీపీయూఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఈహెచ్ఎస్ పథకం ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాల నుంచి 1.5 శాతం వరకు డిడక్షన్ చేస్తున్నప్పటికీ, మెడికల్ ట్రస్ట్ వద్ద సరైన సేవలు అందడం లేదని ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చికిత్స అనంతరం బిల్లుల చెల్లింపుల్లో కూడా ఆలస్యం జరుగుతోందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈహెచ్ఎస్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదనపు డిడక్షన్లను వెంటనే నిలిపివేసి, ఉద్యోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రామగోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. మధన్ కుమార్ పాల్గొన్నారు.

## తాడూరులో దారుణం

**-వ్యక్తిని చంపి కాల్చి చెరువులో పడేసిన దుండగులు**



నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి) తాడూరు మండలంలోని పాపగల్ గ్రామానికి చెందిన అమీర్ (45) ను దారుణంగా హత్యచేసిన దుండగులు సాక్ష్యాలు దొరక కుండా మృతదేహాన్ని కాల్చి చెరువులో పడేసారు.అమీర్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తుండగా చెరువు కట్టపై ఆయన చెప్పులుకనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థుల సంక్షేమానికి మరో అడుగు





**-పేద విద్యార్థుల కోసం ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ**

**-సైకిళ్ల పంపిణీ కార్యక్రమం**

**-ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : జూన్ 01 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి,వారి రవాణా సమస్యల పరిష్కారానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో సోమవారం నాగర్‌కర్నూల్ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.

జిందాల్ స్టీల్ పవర్ సంస్థ సౌజన్యంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న 74 మంది విద్యార్థులతో పాటు నార్లాపూర్ పాఠశాలకు చెందిన 6 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్



అమరేందర్,డీఈఓ రమేష్ కుమార్‌లతో కలిసి మల్లు రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల చదువుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని,సైకిళ్ల ద్వారా వారు సులభంగా పాఠశాలకు చేరుకుని విద్యాభ్యాసాన్ని అంతరాయం లేకుండా కొనసాగించగలరని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

### జూన్ 4 న సోమశిలకు

# సీఎం రేవంత్ రెడ్డి రాక



**కొల్లాపూర్ జూన్ 1 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో పర్యాటక పనులను అదేవిధంగా గాలి మోటర్ స్థలాన్ని పరిశీలించిన అధికార యంత్రం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా లో ఉన్న ప్రాజెక్టులను పనులను పరిశీలన అనంతరం పర్యటక కేంద్రాలను పరిశీలన ముఖ్య మంత్రి .

4 న సోమశిల లోనే బస చేయనున్న ముఖ్యమంత్రి

హెలిప్యాడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా పర్యాటక శాఖ అధికారి.ఈ నెల 4 వ తేదీన పర్యాటక ప్రాంతమైన సోమశిల గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. 4వ తేదీ రాత్రి సోమశిల లోనే సీఎం గారు బస చేయనున్నారు. దానికి సంబంధించి హెలిపాడ్ పనులను మరియు సీఎం గారి పర్యటన ఏర్పాట్లను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారు,జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ గారు, జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ గారు ఇతర ఉన్నతాధికారులు పరిశీలించారు.

# మహబూబ్‌నగర్ డీఈవోగా విజయ కుమారి బాధ్యతల స్వీకారం

**- విద్యాశాఖలో పారదర్శక పాలనపై ఉపాధ్యాయ వర్గాల ఆశలు**

**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విజయ కుమారి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మేడ్చల్ జిల్లా డీఈవోగా పనిచేసిన ఆమె బదిలీపై మహబూబ్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల నిర్వహణ, ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, గతంలో ఇన్‌చార్జి డీఈవోగా పనిచేసిన ఏపూరి ప్రవీణ్ కుమార్‌పై పలు విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ వర్గాలు కొన్ని ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం చర్చనీయాంశమైంది. కొన్ని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, పరిపాలనా వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెలువడ్డాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఇక ప్రవీణ్ కుమార్ దీర్ఘకాల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పరిపాలన బాధ్యతలను విజయ కుమారి చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాలో విద్యాశాఖ పనితీరులో పారదర్శకత, క్రమశిక్షణ పెరుగుతాయనే ఆశాభావాన్ని ఉపాధ్యాయ వర్గాలు వ్యక్తం చేశారు.

**ఏపూరి అవినీతి బాగోతం బయటపడనుందా.? :**

గతంలో ఇన్చార్జి డీఈఓ గా పనిచేసిన ఏపూరి ప్రవీణ్ కుమార్ తీవ్రమైన అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నారు. అనుమతులు లేని గీతం ( మర్లు ), సంస్కృతి, లోండ రాక్, ఐ ఎ ఎఫ్ వంటి స్కూల్ నడుస్తున్న ఏమాత్రం పట్టించుకోలేదని, అదేవిధంగా 25-26 విద్యా సంవత్సరం లో కొత్తగా



ఏర్పాటు చేసిన నారాయణ స్కూల్ ప్రారంభ అనుమతుల విషయంలో పెద్ద మొత్తంలో మామూళ్లు స్వీకరించి ఆఘమేఘాల మీద అనుమతులు కేటాయించినట్లు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు అనుమతులు లేకుండా అడ్మిషన్ లు తిసుకునెందుకు సదరు డీఈఓ లోపాయికారీ సహకారంతో చూసి చూడనట్లు వ్యాహరించాడని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఆఫీస్ పనివేళల్లో కాకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సాయంత్రం 6 గంటల నుంచి ఆఫీసులో కూర్చుని తనకు అనుకూలమైన పనులు చేసుకునేవాడని సదరు సిబ్బందితో కూడా బేరసారాలు కుదరగా ఎడమొకం పెడమకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల నుంచి వేటు తప్పదు అనుకుని భావించిన ప్రవీణ్ కుమార్ లాంగ్ లీవ్ పెట్టి వెళ్లడంతో పాటు అధికారిక సెల్ ఫోన్ సిమ్ కార్డు ను సైతం ఇవ్వకుండా వెళ్ళడం గమనార్హం.

# సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చారిత్రాత్మక ఘట్టం

**- ఒకేరోజు లక్ష ఇళ్ల గృహప్రవేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి, జూన్ 1 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల సొంత ఇంటి కల సాకారమవుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా సోమవారం వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉమ్మాల చామంతి--రవి దంపతుల నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు లక్ష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని, దీనివల్ల పేదల సొంత ఇంటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సొంత గృహాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహనిర్మాణ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రజావాణికి 2 వినతులు

**నాగర్ కర్నూల్ : జూన్ 02(ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు దారుల నుండి 02 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ 2 ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులలో అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీ 01,తగు న్యాయం సంబంధించిన 1అర్జీ ని స్వీకరించి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచనలు చేసి ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.



# జటప్రోలు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నిర్వాసితులకు ఇచ్చిన మాట ఎక్కడ

**-శ్రీశైలం డ్యాం నిర్మాణం శంకుస్థాపన చేసినస్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నీల సంజీవరెడ్డి**

**-డ్యామ్ నిర్మాణంలో 117 గ్రామాలు నీటిమొంపు గురై**

**98 జీవో ప్రకారం నిర్వాసిత బాధితులకు ఉద్యోగం నష్టపరిహారం**

**-46 మంది నిర్వాసితులు హైకోర్టును ఆశ్రమించగా**

**నిర్వాసితులకు హైకోర్టు 98 జీవో కింద ఉద్యోగాలు జడ్జిమెంట్ తీర్పు**

**-నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడ**

**ి అక్కడనే ఉన్నట్లు నిర్వాసితుల ఫైలు**



**కొల్లాపూర్ జూన్ 1 ప్రజా జ్యోతి**

శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు నీల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన శ్రీశైలం డ్యాం నిర్మాణంలో 67 గ్రామాలు నేటి ముంపుకు గురయ్యాయి. 1980లో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కారణంగా పూర్వ ఆంధ్ర ప్రదేశ్ లో 117 గ్రామాలు మునిగాయి వీటిలో ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర లో మహబూబ్నగర్ జిల్లాలోని 67 గ్రామాలు భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన నిర్వాసితులు 98 జీవో ద్వారా నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వము ఉద్యోగంతో పాటు అవసరమైన వసతులు కల్పిస్తామని హామీలు ఇవ్వడం. 98 జీవో బాధితులది శ్రీశైలం నిర్వాసితుల పోస్టు హెల్పర్ అనే దానిపై నిన్న హైదరాబాదు ఈ. న్. సీ. జల సౌధ ఆఫీసులో నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ పటేల్ ను నిర్వాసితులు కలిశారు. నాగర్ కర్నూల్ 50 పోస్టులు గద్వాల జిల్లాకి 50 పోస్టులు మహబూబ్నగర్ జిల్లాకు 50 పోస్టులు మొత్తం కలిపి 200 పోస్టులు ఉన్నాయి అని మాకు సమాచారం సి.ఈ. నాగేంద్ర వివరించారు మీలో ఎవరైనా పేదరికం ఉన్నవారు ఉంటే మీ యొక్క జిల్లాలో పోస్టులు అప్లై చేసుకోమని సమాధానం చెప్పారు. శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో కింద కేటాయించిన 2000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం మాట ఇచ్చింది ఆ మాట పైన మేము అడుగుతున్నాము. 2000 మందికి ఉద్యోగాలు తప్పనిసరిగా కల్పించాలని 98 జీవో బాధితులు అధికారులను కోరారు. 98 జీవో బాధితులు మినిస్టర్లను కలెక్టర్లను ముఖ్యమంత్రి కలవడం జరిగింది, కానీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు 98 జీవో బాధితుల పరిస్థితి.అయితే కర్నూలు జిల్లాకు చెందిన 50 గ్రామాలు మునిగితే అందులో దాదాపు 2500 మందికి నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించింది కానీ పాలమూరు జిల్లాలో 67 గ్రామాలు మునిగిపోయిన అందులో 235 మంది నిర్వాసితులు మాత్రమే ఉపాధి కలిగింది. అనంతరం 2014లో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఎంపిక కమిటీ డి ఎస్ సి ని ఏర్పాటు చేశారు, జీవో నిబంధన ప్రకారం నిర్వాసితులను ఉద్యోగాలకు దాదాపు 2000 మంది అభ్యర్థులను గుర్తించింది. అందులో భాగంగా నిర్వాసితులను 400 మంది అభ్యర్థులు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఈ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు, ఈ సమస్య పైన శ్రీశైలం నిర్వాసితులు తెలంగాణ సీఎం ప్రగతి భవనం లో జరిగే ప్రజావాణి కి హాజరై ముఖ్యమంత్రికి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు. 2023లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 16 సి ఏ డి విభాగం ఓఆర్ తేదీ 10. 2023. సంవత్సరం నుండి నమూనాను 4601/ఒతీశ్రీ/సూ2/2021. జారీ చేశారు. తగిన ధ్రువీకరణ తర్వాత అరుదులైన నిర్వాసితులకు ఉపాధి కల్పించడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వ తీసుకున్నది, వనపర్తి జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం ద్వారా 15-0.14- 1996 సంవత్సరం జీవో ఎంఎస్ నెంబర్ 98. సి.ఎ.డి. డిపార్ట్మెంట్ కింద చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చండి. తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బహిరంగ సభలో శ్రీశైలం బాధితుల గురించి మాట్లాడి, ఉద్యోగ భద్రతలు కుటుంబ నష్టపరిహారాలు కల్పిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో మంత్రులు హామీ ఇవ్వడం. నాటి నుండి నేటి వరకు నిర్వాసితుల సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది. తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని 98 జీవో ప్రకటించి.తేదీ1-1996 సంవత్సరంలో కొంతమందికి జాబులు ఇచ్చి మరి కొంతమందికి కట్ బ్ డేట్ ను అమలు పరిచినారు వారి ఉద్యోగాల కోసం కోర్టుకు ఆశ్రమించగా 98 జీవో ప్రకారం. తేదీ 15-4-1986 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము నిర్వాసితుల గురించి ప్రాజెక్టులు జల విద్యుత్ ప్రాజెక్టులు మరియు డ్యాములు నిర్మాణం కోసం భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన వారికి పునరావాసం నిమిత్తము అరుదులైన వారికి ఉద్యోగాల కోసం ఏడాది లోపల కలెక్టర్ కు దరఖాస్తులు చేసుకుంటే ఆ జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తాం.1987. సంవత్సరంలో వన్ ఇయర్ నిబంధనను తొలగించి వారి ఉద్యోగాల కోసం భారీ మధ్యతరహాసాగు నీరు విద్యుత్ ప్రాజెక్టులలో జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు స్కాలర్ హెల్పర్ డ్రైవర్ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించవచ్చని ప్రభుత్వం జీవోను జారీ.2012 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో.30-4-1999 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ చిరంజీవిలు కలిసి శ్రీశైలం నిర్వాసితుల నిర్ణయం తీసుకొని ఈ ప్రకారం గా చేస్తే చాలామంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లా కలెక్టర్ 2025 కటాఫ్ డేట్లు నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడే నిర్వాసితులు 46 మంది హైకోర్టుకు అప్పీల్ చేసుకోగా కోర్టు తీర్పులో వారికి సాన అనుకూలంగా జడ్జిమెంట్ చెప్పినది నష్టపోయిన నిర్వాసిత బాధితుల కుటుంబాల్లో ఎవరు అరుదులుగా ఉన్న నిర్వాసితునికి ఉద్యోగాలు కల్పించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. మిగతా జిల్లాలలో ఉన్న శ్రీశైలం 2000 మంది నిర్వాసితులకు ఆనాటి హైకోర్టు తీర్పు ప్రకారం వర్తింప చేస్తుందని ప్రభుత్వాలకు తెలుసు ప్రజా ప్రతినిధులకు తెలుసు అధికారులకు తెలుసు కానీ ఉద్యోగాల విషయంలో నష్టపరిహారాల విషయంలో వెనుకడుగు వేస్తున్న ప్రభుత్వం ఎందుకు అని శ్రీశైలం నిర్వాసితులు తెలంగాణ రాష్ట్ర ప్రగతి భవనం ప్రజావాణిలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి లిఖితపూర్వకంగా వారి సమస్యలను సమర్పించుకున్న 2000 నాటినుండి నేటి వరకు నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయిన ప్రజాపాలన ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ ప్రజలకు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం నిర్వాసితుల పైన ఎందుకు ప్రేమ లేదు అని నిర్వాసితులో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాట మరిచిపోయారంటే ఈ విషయాన్ని ఎవరు చెప్పుకోవాలి అని నిర్వసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు హిందూ సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వివరించారు.

## వెల్లటూర్ గ్రామంలో ప్రభుత్వ భూములపై కబ్జాల కలకలం..!

**చిన్నంబావి, జూన్ 1 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమిపై కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారంటూ గ్రామ యువకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 495, 496, 497లకు చెందిన ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే బేస్మెంట్లు, పిల్లర్లు, స్లాబులు నిర్మిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ యువకులు చిన్నంబావి మండల తాహశీల్దార్ వినతిపత్రం సమర్పించారు.గ్రామ యువకులు పరమళ్ళ ప్రకాష్, బోరవెల్లి రవికుమార్, బండారి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చెందిన భూమిని కొందరు వ్యక్తులు తమ సొంత ఆస్తిలా భావించి నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని విమర్శించారు.ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి,ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో సొంత ఇళ్ల స్థలాలు లేని అనేక నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, అలాంటి పేదలకు ఈ భూమిని కేటాయించి ఇళ్ల పట్టాలు అందిస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలకు అవకాశం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, పేదల ప్రయోజనాల కోసం వినియోగించాలని గ్రామ యువకులు కోరారు.



### నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలి



**చిన్నంబావి, జూన్ 1 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన టీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్**



**మహబూబ్‌నగర్, జూన్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**

రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ టీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, జి.టి. కృష్ణ సోమవారం ప్రజా వాణి లో జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోవడం, గోనె సంచులు మరియు రవాణా వాహనాల కొరత కారణంగా రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. వర్షాలకు ధాన్యం కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

నారాయణపేట, జూన్ 1

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమా లు, బహిరంగ సభలు, ప్రజ లు గుమ్మిగుడి ఉండే విధం గా కార్యక్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరా దని తెలిపారు. అనుమతు లు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. ప్రజా జీవనా నికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తి గా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అన వసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపా రు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్య క్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసు కునే అనుమతులు తీసుకో వాలని ఎస్పి కోరారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు.జిల్లా అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణలతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి,సకాలంలో పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ వారం వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 80 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా



నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ విజయవంతంగా పూర్తయ్యిందన్నారు.అలాగే అన్ని ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను జూన్ 15లోగా పూర్తిగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



గద్వాల జూన్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):జూరాల ప్రాజెక్టు,గుడ్డేందొడ్డి రిజర్వాయర్ తదితర ప్రాంతాల పరిశీలన కోసం ఈ నెల 4న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు,వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో హెలీప్యాడ్ నిర్మాణం,భద్రతా ఏర్పాట్లు,ఇతర సౌకర్యాలను పరిశీలించారు.జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామంలోని జెన్‌కో



క్వార్టర్స్,రామాలయం పక్కనున్న ఖాళీ స్థలం తదితర ప్రాంతాల్లో హెలీప్యాడ్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,హెలీప్యాడ్ నుంచి ప్రాజెక్టుల వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యటనకు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉండటంతో సీఎం కాన్వాయ్ ప్రయాణించే రహదారులను తక్షణమే మరమ్మతులు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు.అలాగే,రహదారుల వెంట కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి,ఇతర ఏర్పాట్లన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.పరిశీలన కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య,ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్,ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి,విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**- ప్రజా సమస్యల పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి**

**- ఎన్‌హెచ్-44పై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు**

జడ్చర్ల / మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి సందర్శించి సోమవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ నమోదు విధానం, స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్ నమోదు విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి కేసును సమయానుకూలంగా నమోదు చేసి సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి దశలో పారదర్శకత మరియు జవాబుదారీతనం పాటించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాలను సిబ్బందికి వివరిస్తూ, నిష్పక్షపాత విధులే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. ముఖ్యంగా నేషనల్ హైవే-44పై అధిక ట్రాఫిక్ రద్దీ నెలకొంటున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పర్యవేక్షణ, అవసరమైన చోట ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

అలాగే పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ అంశాలను కూడా పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదగా పలకరిస్తూ, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు.

పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం తగ్గుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులే ప్రజలకు ఆదర్శంగా ఉండాలని పేర్కొంటూ, హెల్మెట్ లేకుండా వచ్చే సిబ్బందిని పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ, వారి విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలు, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత ఇబ్బందులు ఉన్న సిబ్బంది ప్రతి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేరుగా తనను కలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కమలాకర్, ఎస్ఐలు జయప్రసాద్, ఖాదర్, అక్షయదీప్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**- ప్రజావాణిలో 148 వినతుల స్వీకరణ**

**- జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**మహబూబ్‌నగర్, జూన్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
ప్రజావాణిలో వచ్చిన అర్జిదారుల దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో కలిసి అర్జిదారుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

మున్సిపల్, పంచాయతీరాజ్, ఉపాధి కల్పన, గృహ నిర్మాణం, జిల్లా సంక్షేమం, భూ సర్వే రికార్డులు, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, విద్యుత్, జిల్లా సహకార శాఖ, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 148 వినతులను అధికారులు స్వీకరించారు.

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు :
ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఐ.డి.ఓ.సి లో నిర్వహించే తెలంగాణ అవతరణ వేడుకలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 7.15 గంటలకు అమరవీరుల స్మారక స్తూపం వద్ద మంత్రి నివాళులర్పించిన అనంతరం, జిల్లా సమీకృత కార్యాలయంలో ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, 8.05 గంటలకు తెలంగాణ గీతాలాపన, 8.10 గంటలకు మంత్రివర్యుల సందేశం, 8.45 గంటలకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, 9.15 గంటలకు స్టాళ్ల సందర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ప్రజావాణి పోర్టల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు నీటిపారుదల శాఖ, గనులు మరియు భూగర్భశాఖ, దేవరకద్ర మున్సిపాలిటీ అధికారులు ప్రజావాణి పోర్టల్‌లో లాగిన్ చేయలేదని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే పోర్టల్‌లో లాగిన్ అయి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లాలోని పలు శాఖల్లో అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీరాజ్ కార్యాలయం, భూ సర్వే రికార్డుల శాఖల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, నమోదు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుందని పేర్కొంటూ దానిని వేగవంతం చేయాలని జిల్లా ఉపాధి అధికారికి సూచించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ అల్లం నిర్మల, జడ్పి సీఈఓ, ఇంచార్జి డిపిఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

